ఆంధ్రజ్యోతి



చంద్రబాబుకు సంఘీభావంగా సభలో అమరావతి రైతుల ప్లకార్డుల ప్రదర్శన





గుడివాడ గడ్డ మురిసిపోయింది. ఎటుచూసినా 'పచ్చ'దనంతో కనువిందు చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న 'రా.. కదలిరా' బహిరంగ సభ సూపర్ సక్సెస్ అయింది. ఈ సభ క్యాడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. తమ అధినేత ప్రసంగానికి అభిమానులు, కార్యకర్తలు ఈలలు, కేకలతో సంబరాలు చేసుకున్నారు. ప్రధానంగా 'నానీ'లపై రాజకీయ సెటైర్లు వేసే సమయంలో జనం ఆనందపు కేరింతలతో సభ దద్దరిల్లింది. మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు.

దద్దరిల్లిన గుడివాడ

రా.. కదలిరా సభ భారీ సక్సెస్

- 32 ఎకరాల సువిశాల ప్రాంగణం నిండి రోడ్లపైకి జనం
- తెలుగు తమ్ముళ్లలో జోష్ నింపిన చంద్రబాబు
- 7 నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన జనం
- పెడన నుంచి పోటెత్తిన కార్యకర్తలు, అభిమానులు
- రావికి ప్రత్యేక అభినందనలు
- రావి-రాము కాంబినేషన్‌కు హర్షాతిరేకాలు
- గుడివాడ కష్టాలు తీరుస్తా... గుడివాడ-కంకిపాడు రోడ్డును 4 లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తా : బాబు

చంద్రబాబు ప్రసంగానికి అపూర్వ స్పందన



వేదికపై టీడీపీ నేతలు వెనిగండ్ల, కొల్లు, రావి తదితరులు

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : గుడివాడ మండలం మల్లయిపాలెం వద్ద గురువారం సాయంత్రం జరిగిన సభ టీడీపీ కార్యకర్తలు, అభిమానుల్లో జోష్ నింపింది. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచే 32 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సభాప్రాంగణానికి ప్రజలు తరలిరావడం మొదలైంది. సాయంత్రం 5 గంటల సమయానికి పూర్తిగా సభాప్రాంగణం నిండిపోయింది. 5.30కి చంద్రబాబు సభాప్రాంగణానికి చేరుకున్నారు. దీంతో సభాప్రాంగణంలోని ప్రజల్లో ఉత్సాహం హోరెత్తింది. అభిమాన నేతను చూసేందుకు జనం పోటీ పడ్డారు. చంద్రబాబు ప్రసంగంలో గుడివాడ ప్రస్తావనను పలుమార్లు తీసుకొచ్చారు. అన్న ఎన్టీఆర్‌ను స్మరించారు. ఆ సమయంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. గుడివాడ నియోజకవర్గమంటే తనకు ఎంతో ఇష్టమని, ఎన్టీఆర్ తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన ప్రాంతంలో తాను నిలబడి మాట్లాడటం తన పూర్వజన్మ సుకృతం అని చంద్రబాబు పేర్కొన్నారు. ఎందరో మహామహులు పుట్టిన తులసి వనం లాంటి గుడివాడ నియోజకవర్గంలో ఇప్పుడు గంజాయి మొక్కలు పెరుగుతుండటం బాధగా ఉందన్నారు.

స్థానిక సమస్యల ప్రస్తావన

చంద్రబాబు తన ప్రసంగంలో స్థానిక సమస్యలను ప్రస్తావించారు. వాటికి ప్రజల నుంచి స్పందన లభించింది. పామర్రు-గుడివాడ రహదారిలో ప్రమాదం జరగని రోజంటూ ఉండదని, అధికారంలోకి రాగానే రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. గుడివాడ-కంకిపాడు రహదారిని నాలుగు లైన్‌ల రహదారిగా మారుస్తానని స్పష్టం చేశారు. గుడివాడలో నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని, తామొచ్చాక పనులను వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఎన్టీఆర్ స్టేడియం అభివృద్ధికి రూ.13 కోట్లు, ఇండోర్ స్టేడియం అభివృద్ధికి రూ.5కోట్లు ఇస్తే వాటిని పక్కదారి పట్టించారని, అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామన్నారు.

రావి కుటుంబానికి ప్రత్యేక అభినందనలు

చంద్రబాబు తన ప్రసంగంలో రావి వెంకటేశ్వరరావు కుటుంబాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రావి వెంకటేశ్వరరావు తండ్రి రావి శోభనాద్రి ఎన్టీఆర్ తొలిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఆయనకు ఎలక్షన్ ఏజెంటుగా పనిచేశారని, ఆ కుటుంబం తొలి నుంచి టీడీపీ పట్ల తరగని అభిమానంతో ఉందన్నారు. రావి వెంకటేశ్వరరావు పార్టీ కోసం అంకుఠిత దీక్షతో పనిచేస్తున్నారని

- మిగతా 4లో

ఆంక్షల సంకెళ్లు!

నేడు విజయవాడలో అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభం సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

- ఎంజీ రోడ్డు మూసివేత

(ఆంధ్రజ్యోతి - విజయవాడ) : విధులకు వెళ్లడానికి హడావుడిగా బయటకు వస్తున్నారా? పిల్లలను స్కూల్లో దింపాలని కంగారు పడుతున్నారా? నిత్యం వెళ్లే రహదారుల్లో వెళ్తే మీరు బుక్కైపోయినట్టే. స్వరాజ్య మైదానంలో అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవం కారణంగా నగరంలో శుక్రవారం ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నగరానికి ప్రధాన రహదారుల్లో ఒకటిగా ఉన్న ఎంజీ రోడ్డును పూర్తిగా మూసివేస్తామని పోలీసులు ప్రకటించారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు ఎంజీ రోడ్డులో ఎలాంటి వాహనాలను అనుమతించరు. ఈ మార్గంలో నిత్యం సాగే ట్రాఫిక్ భారమంతా ఇతర రహదారులపై పడుతుంది. అక్కడ ఉండే ట్రాఫిక్‌కు అదనపు భారం తోడవుతుంది. మామూలు రోజుల్లో వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారులు అనేక ప్రణాళికలు అమలు చేస్తున్నా సత్ఫలితాలు మాత్రం కనిపించడం లేదు. నగరంలోని కొన్ని కూడళ్లలో మాత్రమే సిగ్నల్స్‌పై ట్రాఫిక్‌ను నడుపుతున్నారు. బెంజ్‌సర్కిల్‌లో మాన్యువల్‌గా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. జాతీయ రహదారులతోపాటు, నగరంలో మిగిలిన రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లిస్తారు. ఉదయం ఆరు గంటల నుంచి భారీ వాహనాలను నగరంలోకి ప్రవేశించకుండా మళ్లిస్తారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సభ పూర్తయ్యే వరకు వాహనదారులకు ఇక్కట్లు తప్పవని తెలుస్తోంది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సభ పూర్తయిన తర్వాత అంబేడ్కర్ స్మృతివనం వద్దకు జగన్ చేరుకుంటారు. అక్కడ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత ఎంజీ రోడ్డు నుంచి ప్రకాశం బ్యారేజీ మీదుగా తాడేపల్లికి జగన్ వెళ్తారు. ఈ అన్ని మార్గాల్లో ఆంక్షలు ఉన్నాయి. వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని అధికారులు చెబుతున్నా ఆ పరిస్థితి క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి భారీగా బస్సులు ఈ సభకు రాబోతున్నాయి. ఈ బస్సుల పార్కింగ్‌కు ఇటు తూర్పు, అటు పశ్చిమ వైపున ప్రదేశాలు కేటాయించారు. సభ పూర్తయిన తర్వాత జనమంతా ఒక్కసారిగా బయటకు వస్తారు. వారు వచ్చిన వాహనాలూ ఒకేసారి కదులుతాయి. ఈ పరిస్థితుల మధ్య నగరంలోని ట్రాఫిక్ పూర్తిగా ఇరుక్కుపోయే సూచనలు కనిపిస్తున్నాయి. పది గంటల వరకు ఆంక్షలు విధించినప్పటికీ రాత్రి 12 గంటల వరకు నగరంలో ట్రాఫిక్ స్తంభించిపోవడం ఖాయమని తెలుస్తోంది. నగరంలో ఎంజీ రోడ్డు, ఏలూరు రోడ్డు తప్ప మిగిలిన రహదారులన్నీ ఇరుకిరుగ్గా ఉన్నాయి. ఈ ఆంక్షల ప్రభావం కరకట్టలపైనా పడుతుంది. మొత్తంగా శుక్రవారం నగరంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారే అవకాశాలు ఉన్నాయి.



దేశానికే మణి దీపం..అంబేడ్కర్

కాంస్య విగ్రహావిష్కరణలో ప్రజల సహకారం అవసరం

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ కాంతిరాణా
- విగ్రహావిష్కరణకు 2626 బస్సుల వినియోగం

- 4లో..

రక్షణనిధి అవుట్.. స్వామిదాసు ఇన్



రక్షణనిధి



స్వామిదాసు

తిరువూరు, జనవరి 18 : తిరువూరు నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధికి మొండిచెయ్యి చూపించిన వైసీపీ అధిష్టానం... ఇటీవలే పార్టీ తీర్థం పుచ్చుకున్న నల్లగట్ల స్వామిదాసును అభ్యర్థిగా ప్రకటించింది. గురువారం పార్టీ అధిష్టానం విడుదల చేసిన నాలుగో జాబితాలో ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయిన తిరువూరు అభ్యర్థిగా ఆయన్ని ఖరారు చేసింది. విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) వర్గం అయిన స్వామిదాసు ఆయనతో పాటు టీడీపీని వీడి భార్య నల్లగట్ల సుధారాణితో కలిసి వైసీపీలో చేరారు. 1994 నుంచి వరుసగా రెండుసార్లు విజయం సాధించారు. తదుపరి జరిగిన ఎన్నికల్లో వరుసగా పార్టీ మూడుసార్లు సీటు ఇచ్చిన ఓటమి చెందారు. కొక్కిలిగడ్డ రక్షణనిధి చివర వరకు తిరువూరు సీటు తనదే అని హ్యాట్రిక్ సాధిస్తానని ధీమావ్యక్తం చేసేవారు. అనూహ్యంగా తిరువూరు వైసీపీ అభ్యర్థిగా అదిష్టానం స్వామిదాసు పేరును ఖరారు చేయడంతో రక్షణనిధి టీడీపీ లేదా జనసేన పార్టీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నాయనే చర్చ నడుస్తోంది.

గుడివాడలో స్వల్ప ఉద్రిక్తత

- ర్యాలీని అడ్డుకునేందుకు వైసీపీ విశ్వప్రయత్నం

- 4లో..

చచ్చినా.. బతికినా ఉద్యమం ఆపేది లేదు

- 38వ రోజుకు అంగన్వాడీల దీక్షలు

- 4లో..



బందరులో..


ఎన్టీఆర్ స్టేడియం మలుపు వద్ద టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య వివాదం

గుడివాడలో స్వల్ప ఉద్రిక్తత

- శాంతియుత ర్యాలీని అడ్డుకునేందుకు వైసీపీ విశ్వప్రయత్నం
- ఎన్టీఆర్ ఫ్యాన్స్ ముసుగులో అల్లరిమూకల ఆగడాలు
- టీడీపీ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్
- పోలీసుల తీరుపై మాజీ ఎమ్మెల్యే రావి ఫైర్


సీనియర్, జూనియర్ ఎన్టీఆర్‌ల మధ్య నాని చిత్రాలతో జెండా

గుడివాడ, జనవరి 18 : అన్న నందమూరి తారకరామారావు వర్ధంతి కార్యక్రమాల్లో అధికార వైసీపీ ఓవరాక్షన్, పోలీసుల అత్యుత్సాహంతో స్వల్ప ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. శాంతియుతంగా టీడీపీ నిర్వహిస్తున్న ర్యాలీపైకి ఎమ్మెల్యే కొడాలి నాని అనుచరులు అల్లరిమూకతో దాడికి తెగబడ్డారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో వస్తున్న టీడీపీ శ్రేణులను పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని తొలుత స్టేడియం వద్ద ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి నివాళులర్పించి స్టేడియం కార్యాలయంలోనే కూర్చున్నారు. దీంతో ఎమ్మెల్యేకు పోలీసులు యిచ్చిన సమయం మించి పోతున్నా ఏమి చేయాలో పాలుపోక పోలీసులు మిన్నకుండిపోయారు. స్థానిక బైపాస్ రోడ్డులోని టీడీపీ కార్యాలయం నుంచి స్టేడియం వద్దకు ర్యాలీగా బయలుదేరిన టీడీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప తోపులాట జరిగింది. బారికేడ్లను కార్యకర్తలు తోసివేయడంతో ఒన్‌టౌన్ సీఐ ఇంద్ర శ్రీనివాసరావు లాఠీతో విరుచుకుపడ్డారు. ఎట్టకేలకు టీడీపీ ర్యాలీ ముందుకు కదిలింది.

నాని అనుచరుల అత్యుత్సాహం

టీడీపీ ర్యాలీ స్థానిక మెయిన్ రోడ్డులోని ఎన్టీఆర్ స్టేడియం మలుపు వద్దకు చేరుకోగా ఎమ్మెల్యే నాని తన అనుచరులను ర్యాలీపైకి ఉసిగొల్పారు. నాని ముఖ్య అనుచరులు వల్లూరుపల్లి సుధాకర్, గుడ్లవల్లేరు బాబ్జీ తదితరులు ర్యాలీపైకి దాడికి తెగబడేందుకు ప్రయత్నించారు. పోలీసులు వైసీపీ శ్రేణులను నిలుపుదల చేసేందుకు విశ్వప్రయత్నం చేశారు.

జెండాలతో వైసీపీ అల్లరిమూకల కవ్వింపు చర్యలు

జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ముసుగులో వైసీపీ అల్లరిమూకలు నడిరోడ్డుపై డీజే పెట్టి డ్యాన్స్‌లు చేస్తూ గంటపాటు ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారు. పోలీసులు వారిని నిలువరించేందుకు కూడా ప్రయత్నించలేదు. తెల్లరంగు జెండాపై సీనియర్, జూనియర్ ఎన్టీఆర్ చిత్రాలు, నాని ఫొటో ముద్రించి వైసీపీ అల్లరి మూకలు పట్టణంలో హల్‌చల్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మాత్రం తాము ఎటువంటి కార్యక్రమం చేపట్టలేదని ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.

చంద్రబాబుకు ఘన స్వాగతం



పామర్రు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొనేందుకు నిమ్మకూరు విచ్చేసిన చంద్రబాబుకు పామర్రు టీడీపీ, జనసేన ఇన్‌చార్జ్‌లు వర్లకుమార్‌రాజా, తాడిశెట్టి నరేష్, టీడీపీ నేత గొర్రెపాటి శ్రీనివాస్ చంద్ తదితరులు ఘనస్వాగతం పలికారు. గ్రామస్థులు, మహిళలు హారతులతో స్వాగతం పలికారు. చంద్రబాబే కాబోయే సీఎం అంటూ నినాదాలతో హోరెత్తించారు. గుడివాడ మల్లాయిపాలెంలో ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో చంద్రబాబుకు రాష్ట్ర, జిల్లా నేతలు అపూర్వస్వాగతం పలికారు.


బాబుకు చిరుకానుక ఇస్తున్న వెనిగండ్ల


నిమ్మకూరులో బామ్మను పరామర్శిస్తూ..



గుడివాడ ప్రభంజనం

- జగన్ అరాచక, రాక్షస పాలనకు రోజులు దగ్గరపడ్డాయి
- గుడివాడలో 'రా కదలి రా' సభలో రాష్ట్ర, జిల్లా నేతలు

గుడివాడ/గుడివాడ రూరల్/నందివాడ/గుడ్లవల్లేరు : ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనతో రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కు వెళ్లిందని, చంద్రబాబు వస్తేనే తిరిగి గాడిలో పడుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. గురువారం గుడివాడ మల్లాయిపాలెంలో జరిగిన 'రా..కదిలిరా' బహిరంగ సభ విజయవంతమైంది. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజ్యసభ ఎంపీ కనకమేడల రవీంద్ర మాట్లాడుతూ, గుడివాడలో పుట్టి, 1982లో టీడీపీని స్థాపించి తొమ్మిది నెలలు వ్యవధిలో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో దారుణాలు, అరాచకాలతో రాక్షస పాలన సాగుతోందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు పాలన అత్యవసరమన్నారు.


గుడివాడలో చంద్రబాబు సభకు హాజరైన జనం

- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చంద్రబాబు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే సందేహం ప్రతి ఒక్కరిలో ఉందన్నారు.
- మాజీమంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం గాడిలో పడుతుందన్నారు. బడుగు, బలహీనవర్గాలు చంద్రబాబుకు అండగా నిలవాలన్నారు. గుడివాడలో రామును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.
- మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లా

జగన్‌రెడ్డి తుంగలో తొక్కాడన్నారు. టీడీపీ, జనసేనల ప్రభంజనంలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు.

- మాజీమంత్రి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, జగన్ అధికారంలోకి వచ్చాక బి.ఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని



డుతూ, రాష్ట్రంలో అవినీతి పాలనను అంతమొందించే సమయం వచ్చిందన్నారు. టీడీపీ, జనసేన అధికారంలోకి రావాలన్నారు. 1982లో అన్న ఎన్టీఆర్ నాడు 'రా కదలిరా' అని పిలుపునివ్వగా ప్రజలు అఖండ విజయాన్ని అందించారన్నారు. ఇప్పుడు జగన్ నియంత పాలన అంతానికి చంద్రబాబు 'రా కదలిరా' పిలుపునకు ప్రజలు కదలిరావాలని కోరారు.

- జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రాము మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రులకు బూతులు తిట్టడం తప్ప ఏమీ తెలియదన్నారు. గుట్కా నాని ప్రజల కష్టాల గురించి ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. ఓటుతో జగన్‌ను నేలమట్టం చేద్దామని పిలుపునిచ్చారు.
- మచిలీపట్నం ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి చేయకుండా అప్పులు చేయడమే పనిగా పెట్టుకున్నాడని, జగన్‌ను సాగనంపే రోజు దగ్గరకు వచ్చాయన్నారు.
- గన్నవరం ఇన్‌చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, నీ కోసం జీవిస్తే నీ కుటుంబంలో నిలుస్తావని, ప్రజల కోసం జీవిస్తే వారి గుండెల్లో ఎల్లకాలం గుర్తుంటావని బీఆర్ అంబేడ్కర్ అన్నారని.. చంద్రబాబు జైలులో ఉంటే జనసేన అధినేత పవన్ కలిసి పని చేద్దామని ముందుకు వచ్చారన్నారు.
- పెడన ఇన్‌చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, సకాలంలో నీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆదుకునేందుకు ముందుకు రాలేదని ఆరోపించారు.
- గుడివాడ జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ, టీడీపీ, జనసేనలు ఏ కార్యక్రమం చేపట్టిన బూతుల నాని ఆటంకాలను సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. వాటిని అంతే స్థాయిలో తిప్పికొడుతున్నామన్నారు.
- మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, అన్ని వర్గాలకు ఇబ్బంది పెడుతున్న జగన్ పాలన అంతం అవ్వాలన్నారు. 30నెలలు మంత్రిగా ఉండి కూడా పైసా అభివృద్ధి కూడా చేయలేని వ్యక్తిగా గుడివాడ చరిత్రలో నాని నిలిచాడన్నారు.
- నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము మాట్లాడుతూ, జనప్రభంజనాన్ని చూసి నానికి వణుకు మొదలైందన్నారు. చంద్రబాబు సభకు 5వేల కంటే ఎక్కువ వస్తే సర్దుకుంటానని చెప్పాడని, ఎప్పుడు తట్టా బుట్టా సర్దుకుంటావో చెప్పాలన్నారు. ఎన్‌టీఆర్ వర్ధంతికి ఆటంకాలు సృష్టించడమే పనిగా పెట్టుకుని, 30మంది పోలీసులు దండ వేయకుండా ఆపాలని చూశాడన్నారు. బెదిరింపులకు భయపడే పరిస్థితి లేదని, దేనికైనా సిద్ధంగా ఉన్నామన్నారు.
- మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ సయ్యద్ ఖాజావలీ, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్, జలీల్‌ఖాన్, విజయవాడ పార్లమెంట్ నాయకులు కేశినేని శివనాథ్(చిన్ని), గుడివాడ అర్బన్ బ్యాంకు చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, నాయకులు నాగుల్‌మీరా, వీరంకి గురుమూర్తి, పిల్లి మాణిక్యాలరావు, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహిళలకు వడ్డీ రాయితీ చెక్కును అందిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

17861 మంది గృహ లబ్ధిదారులకు రూ.2.06 కోట్ల వడ్డీ రాయితీ

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

కృష్ణలంక, జనవరి 18 : నిరుపేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం గృహాలను మంజూరు చేయడంతో పాటు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు బ్యాంకుల నుంచి రుణ సహాయంతో పాటు పూర్తి వడ్డీ రాయితీ కల్పిస్తున్నట్టు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. గృహ నిర్మాణాలకు రుణాలు పొందిన మహిళలకు వడ్డీ రాయితీ ఆర్థిక సహాయాన్ని గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా వారి ఖాతాల్లో జమ చేశారు. కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్సు హాలు నుంచి వీక్షించిన అనంతరం జిల్లా లబ్ధిదారులకు వడ్డీ రాయితీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతకు అదనంగా ఇంటి నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేసిన వెంటనే తదుపరి నిర్మాణం కోసం ముందస్తు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 55942 మంది లబ్ధిదారులకు రూ.35 వేల చొప్పున రూ.197.08 కోట్లు రుణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ మేయర్లు అవుతు శైలజారెడ్డి, బెల్లం దుర్గ, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండి పుణ్యశీల పాల్గొన్నారు.

కృష్ణాజిల్లాలో 23270 మందికి రూ.3.23కోట్లు జమ

మచిలీపట్నం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గృహనిర్మాణ లబ్ధిదారులు 23270 మందికి రూ.3.23కోట్ల వడ్డీని జమచేసినట్టు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలునుంచి కలెక్టర్, కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గృహనిర్మాణం వేగవంతంగా పూర్తిచేసేందుకు డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి బ్యాంకులనుంచి రూ.35వేలను రుణంగా ఇప్పించడం జరిగిందన్నారు. రుణానికి సంబంధించిన వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు. జిల్లాలో 70,630మంది లబ్దిదారులకు రూ.248.83కోట్లను ఇంటినిర్మాణం నిమిత్తం రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, గృహనిర్మాణ సంస్థ పీడీ జీవీ సూర్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేటినుంచి జిల్లాలో కులగణన

- కృష్ణాజిల్లా కలెక్టర్ రాజాబాబు



మచిలీపట్నం,జనవరి18(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శుక్రవారం నుంచి కులగణన ప్రారంభమవుతుందని కలెక్టర్ రాజాబాబు తెలిపారు. తన ఛాంబరులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి జిల్లాలో కులగణనను ప్రారంభించి ఈనెల 28నాటికి పూర్తిచేస్తామన్నారు. సచివాలయ పరిధిలోని వలంటీర్ల సహకారంతో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. సేకరించిన సమాచారాన్ని ఫిబ్రవరి 5వతేదీ నుంచి 15వతేదీ వరకు మూడంచెలలో మండల, డివిజన్‌స్థాయి అధికారులు పునఃపరిశీలన చేస్తారన్నారు. సేకరించే సమాచారం కుటుంబ యజమాని, వలంటీర్, సచివాలయ సిబ్బంది ధృవీకరణే ప్రామాణికమన్నారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమాచారం సేకరించే సమయంలో ఎలాంటి ధృవీకరణపత్రాలు ఇవ్వనవసరం లేదన్నారు. ఈసర్వేకు సంబంధించి ఇప్పటికే అధికారులకు తగు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత చేపట్టిన కులగణనకు ప్రజలు సహకరించాలని, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేయిస్తోందన్నారు. కులగణన సున్నితమైన అంశమని పారదర్శకంగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ డీడీ షాహిద్‌బాబు, వార్డు సచివాలయాల సమన్వయకర్త రవికాంత్ పాల్గొన్నారు.

దేశానికే మణి దీపం.. అంబేడ్కర్

- కాంస్య విగ్రహావిష్కరణలో ప్రజా సహకారం అవసరం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ కాంతిరాణా


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు, సీపీ కాంతిరాణా

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/కృష్ణలంక) : దేశ రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుని జ్ఞాపకాన్ని విగ్రహ రూపంలో ఎన్టీఆర్ జిల్లాలో ప్రతిష్ఠించడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, పోలీసు కమిషనర్ కాంతి రాణాలు అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ కానున్న భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి వస్తున్న లక్షన్నర మంది ప్రజలకు ఆతిథ్యం ఇవ్వడం మన బాధ్యత కాబట్టి ఈ క్రమంలో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను నగర ప్రజలు గుర్తించి సహకరించాలని కోరారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ, అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి 120 మెట్రిక్ టన్నుల కాంస్యం, తయారీకి 400 మెట్రిక్ టన్నుల స్టెయిన్‌లెస్ స్టీల్ వినియోగించారని, స్మృతివనం ప్రహరీ చుట్టూ 2,200 మెట్రిక్ టన్నుల రాజస్థాన్ పింక్ ఇసుక రాయిని ఉపయోగించారన్నారు. ఈ అద్భుతమైన విగ్రహాన్ని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జాతికి అంకితం చేయనున్నారని వివరించారు. ఈ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వాహనాల రాకపోకల్లో కొన్ని మార్పులు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా వాహనదారులు ప్రయాణ మార్గాన్ని మార్చుకోవాలని సూచించారు. పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా మాట్లాడుతూ, నగరంలోనికి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి భారీ వాహనాలకు ప్రవేశం వుండదన్నారు. ఇందుకు అనుగుణంగా చేపట్టిన మార్పులను వివరించారు. నగర శివార్లలో పోలీసు సిబ్బంది సూచనల మేరకు వాహన చోదకులు తమ తమ మార్గాన్ని నిర్దేశించుకోవాలని పోలీసు కమిషనర్ కోరారు.

విగ్రహావిష్కరణకు 2626 బస్సుల వినియోగం

విజయవాడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : అంబేడ్కర్ స్మృతివనం ప్రారంభోత్సవానికి రాష్ట్ర వ్యాప్తంగా జనాలను తరలించేందుకు 2626 బస్సులను ప్రభుత్వం వినియోగిస్తోంది. వాటిలో 600 ప్రైవేటు, స్కూల్ బస్సులు ఉన్నాయి. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల నుంచి అత్యధికంగా 440 ఆర్టీసీ బస్సులను ప్రభుత్వం తీసుకుంది. ప్రైవేటు, స్కూల్ బస్సులు 600 ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచే సమీకరిస్తున్నారు. విజయవాడ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ)కి బస్సుల సేకరణ బాధ్యత అప్పగించారు. ప్రైవేటు బస్సులు 100, మిగిలినవన్నీ పాఠశాల బస్సులను తీసుకుంటున్నారు. ఇప్పటికే పాఠశాలల యాజమాన్యాలకు రవాణా శాఖ అధికారులు సమాచారాన్ని అందించారు. విజయవాడలో అంబేడ్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు లక్ష మందికి పైగా జనసమీకరణ చేస్తున్నారు. రెవెన్యూ, కార్పొరేషన్, సచివాలయ పరిధిలోని వలంటీర్లకు ఈ బాధ్యతలను అప్పగించారు.

వేతనాలు పెంచి సమ్మెను విరమింపజేయాలి

- పలువురు వక్తలు

ధర్నాచౌక్, జనవరి 18 : అంగన్వాడీలకు వేతనాలను పెంచి నిరవధిక సమ్మెను విరమింపజేయాలని పలు సంఘాల నేతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారానికి స్థానిక ధర్నాచౌక్‌లో చేపట్టిన నిరవధిక నిరహారదీక్ష రెండోరోజు గురువారం కొనసాగింది. అంగన్వాడీల కనీస డిమాండ్ పరిష్కరించడం అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం అవుతుందన్నారు. శిబిరాన్ని పలు కార్మిక సంఘాల నేతలు సందర్శించి తమ సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విగ్రహావిష్కరణలతో మహనీయుల ఆశయాలు నెరవేరవన్నారు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణ నేపథ్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళల గురించి మహిళల అసమానత గురించి అంబేడ్కర్ చెప్పిన విషయాలను ఉద్ఘాటించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సామాజిక సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోర్టు తీర్పులు ఇచ్చిన విషయాన్ని గమనించాలన్నారు. రాజ్యాంగం ప్రకారం కనీస హక్కుల కోసం పోరాడుతున్న వారిపై అణచివేత తగదన్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం, మహిళా సంఘం, వ్యవసాయ సంఘం నేతలు ఉమామహేశ్వరరావు, అంద్ర మల్యాద్రి, వి.వెంకటేశ్వర్లు, దడాల సుబ్బారావు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

దద్దరిల్లిన గుడివాడ

(3వ పేజీ తరువాయి)

ప్రశంసించారు. రావి, రాములను సమన్వయపరచి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు ప్రజలు పెద్ద ఎత్తున హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

● కొడాలిపై విసుర్లకు జనం హర్షాతిరేకాలు

చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యే కొడాలి నాని గురించి మాట్లాడిన ప్రతిసారి ప్రజల నుంచి భారీ స్థాయిలో స్పందన వచ్చింది. నాని చేసిన అభివృద్ధి నిల్- అవినీతి ఫుల్ అని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు జనం ఈలలు వేశారు.

● పెడన నుంచి భారీ జనసమీకరణ

పెడన నియోజకవర్గం నుంచి టీడీపీ అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ నియోజకవర్గ ఇన్‌చార్జి కాగిత కృష్ణ ప్రసాద్‌ను సమన్వయం చేసుకుంటూ 'రా కదలిరా' సభకు నియోజకవర్గ పరిశీలకుడిగా నియమితులైన కేశినేని చిన్ని జన సమీకరణలో సక్సెస్ అయ్యారు. పెడన నుంచి సుమారు 50 బస్సులు. 100కుపైగా కార్లలో జనం తరలివచ్చారు. వీరితోపాటు పలువరు స్వచ్ఛందంగా హాజరయ్యారు.

● వైసీపీ ఎమ్మెల్యేలపై విసుర్లు

చంద్రబాబు తన ప్రసంగంలో మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యేలపై విసుర్లు విసిరారు. ముఖ్యంగా కొడాలి నానితోపాటు పేర్ని నాని, జోగి రమేశ్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు జనాల్లో విపరీతమైన స్పందన తీసుకొచ్చాయి. నానిలనుద్దేశించి.. ఇక్కడేమో బూతుల మంత్రి.. అక్కడేమో నీతుల మంత్రి అంటూ చేసిన వ్యాఖ్యతో జనాలు ఈలలు.. చప్పట్లతో తమ ఆనందం వెలిబుచ్చారు. ఆయా ఎమ్మెల్యేలు ఏయే అవినీతి పనులు చేశారో చంద్రబాబు సవివరంగా తన ప్రసంగంలో ప్రస్తావించడంతో జనాలు అరుపులు కేకలతో స్వాగతించారు. మొత్తం మీద చంద్రబాబు చేసిన ప్రసంగం గత సభల కన్నా భిన్నంగా ఉందని పలువురు టీడీపీ అభిమానులు అభిప్రాయపడ్డారు. సమయపాలన విషయంలోనూ చంద్రబాబు ఈసారి బాగా మారిపోయారని వారు వ్యాఖ్యానించడం గమనార్హం. కేవలం అరగంట తేడాతో చంద్రబాబు సభా కార్యక్రమం ముగిసింది. గతంలో అయితే గంటల గంటల తేడాతో ఆయన కార్యక్రమం సాగేదని వారు గుర్తు చేసుకున్నారు.

ఎవరొచ్చినా జూనియర్ ఎన్టీఆర్‌ను ఏమీ చేయలేరు : కొడాలి నాని

గుడివాడ : బాలకృష్ణ, చంద్రబాబులాంటి వెయ్యి మంది వచ్చినా జూనియర్ ఎన్టీఆర్‌ను ఏమీ చేయలేరని, ఫ్లెక్సీలను తొలగించడం తప్పు అని ఎమ్మెల్యే కొడాలి నాని ఎద్దేవా చేశారు. గురువారం స్టేడియం వద్ద గల ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, ఎన్టీఆర్‌లాంటి మహనీయుడి ఆశయాలకు అనుగుణంగా తాను పని చేస్తున్నానన్నారు.


నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

చచ్చినా.. బతికినా ఉద్యమం ఆపేది లేదు

- 38వ రోజుకు అంగన్వాడీల దీక్షలు

మచిలీపట్నం టౌన్, జనవరి 18 : చచ్చినా.. బతికినా ఉద్యమం మాత్రం కొనసాగిస్తామని అంగన్వాడీ కార్యకర్తల సంఘ జిల్లా నాయకురాలు రమాదేవి, ప్రాజెక్టు సంఘ కార్యదర్శి రిజినారాణి స్పష్టం చేశారు. మచిలీపట్నం ధర్నాచౌక్ వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షాశిబిరం గురువారం 38 వరోజు కొనసాగింది. ఈ సందర్భంగా శిబిరంలో సంఘ ప్రతినిధులు మాట్లాడారు. ఎస్మా నోటీసులు జారీచేసినా జీతాలు పెంచేవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. నోటీసులకు భయపడేది లేదన్నారు. ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ప్రభుత్వం దిగివస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.


కాకాని కల్యాణ మండపంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న చలసాని ఆంజనేయులు

ఎన్టీఆర్ కృషితోనే పాడి రైతులకు ఆర్థిక సాధికారత

- విజయ డెయిరీ చైర్మన్ చలసాని

హనుమాన్‌జంక్షన్, జనవరి 18 : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పాడి రైతులకు మ్యాక్స్ చట్టం ద్వారా ఆర్థిక సాధికారత అందించిన ఘనత దివంగత నేత ఎన్టీ రామారావుకు దక్కుతుందని విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక మిల్క్ చిల్లింగ్ సెంటర్ ఆధ్వర్యంలోని కాకాని కల్యాణ మండపంలో ఎన్టీఆర్ విగ్రహానికి చలసాని పూల మాలవేసి నివాళి అర్పించారు. ఎన్టీఆర్ విగ్రహంతో పాటు కాకాని వెంకటరత్నం విగ్రహానికి పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పాడి రైతులకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పాడి పశువులు పెంపకం మీద జీవనం సాగించే రైతులకు ఎన్టీఆర్ తెచ్చిన మ్యాక్స్ చట్టం జీవన స్థితిగతులను మార్చి వేసిందన్నారు. అటువంటి ఎన్టీఆర్ మహనీయుడిగా చిరస్మరణీయుడుగా నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో హనుమాన్‌జంక్షన్ మిల్క్ సెంటర్ మేనేజర్ కిరణ్‌కుమార్, ట్రస్టు సభ్యులు పిన్నమనేనిలక్ష్మీప్రసాద్,పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల అధ్యక్షులు కొల్లిరంగారావు,లింగం శ్రీధర్,ఎనికేపల్లి శ్రీమన్నారాయణ, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.



బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	110, 118, 129
చికెన్ విత్ స్కిన్	208
చికెన్ స్కిన్‌లెస్	218

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.30

నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించండి: డీఈవో

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 18: జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఈనెల 20న 11 గంటలకు సజావుగా నిర్వహించాలని సిబ్బందికి డీఈవో తాహెరాసుల్తానా సూచించారు. వేలేరు జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కంకిపాడు హైస్కూల్‌లో నిర్వహించిన శిక్షణలో ఆమె మాట్లాడారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను, ఇతరులను అనుమతించొద్దని, పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు గంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు సూచించారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోలేని వారు పరీక్ష రోజు 9 గంటలలోపు ఫోటో, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పరీక్షా కేంద్ర నిర్వాహకులను(హెచ్‌ఎం) కలిసి అడ్మిట్‌కార్డు(హాల్‌టికెటు) పొందవచ్చని పేర్కొన్నారు.


గన్నవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు, పోరంకిలో బోడె ప్రసాద్, ప్రసాదంపాడు ఎస్‌ఈఆర్ సెంటర్, వీరవల్లిలో టీడీపీ నేతలు

కారణజన్ముడు ఎన్టీఆర్

వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు • ఘన నివాళులర్పించిన టీడీపీ నేతలు

టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతిని గురువారం వాడవాడలా ఆపార్టీ నేతలు, అభిమానులు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. ఆయన కారణజన్ముడని, సంక్షేమ పథకాలకు ఆద్యుడని కొనియాడారు. అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించారు.

గన్నవరం, జనవరి 18: ఎన్టీఆర్ కారణజన్ముడని, పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం తెచ్చి సమర్థవంతంగా అమలు చేశారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గన్నవరంలోని ఎన్టీఆర్ విగ్రహానికి యార్లగడ్డ పూలమాల వేసి నివాళులర్పించారు. నేతలు జాస్తి వెంకటేశ్వరరావు, దొంతు చిన్న, బోడపాటి రవికుమార్, గుండపనేని ఉమావరప్రసాద్, మూల్పూరి సాయి కల్యాణి, మండవ లక్ష్మి, మేడేపల్లి రమాదేవి, జాస్తి శ్రీధర్, తుల్లిమిల్లి ఝాన్సీ, చిక్కవరపు రమాదేవి, దేవినేని సులోచన, మండవ రమ్యకృష్ణ, బడుగు ఝాన్సీ పాల్గొన్నారు. ముస్తాబాదలో పాలడుగు మల్లికార్జునరావు, మేడేపల్లి కాంతారావు, కంచర్ల ఈశ్వరరావు, షేక్ అభిల్యాజ్, జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

పెనమలూరు: తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. టీడీపీ నాయకులతో కలిసి పోరంకిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకరబాబు, యార్లగడ్డ సుచిత్ర, సంగెపు రంగారావు, పీతా గోపిచంద్, అంగిరేకుల మురళి, షేక్ ఇమాం, శొంఠి శివరాం ప్రసాద్, మల్లంపాటి విజయలక్ష్మి, బోడె సురేంద్ర, దండమూడి సాయిసుధ, సలీం, జుజ్జువరపు లింగయ్య, యాళ్ల చక్రవర్తి, సౌజన్య, జన్ను నాగరాజు, అబ్రహం, మధు పాల్గొనారు. పెనమలూరులో టీడీపీ సీనియర్ నాయకుడు మారుపూడి ధనకోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. బొమ్మిడి అన్నపూర్ణ, కోయ ఆనంద్ ప్రసాద్, మట్టా జాన్, తోటకూర ఉదయభాస్కర్, చిగురుపాటి శ్రీనివాస్, కిలారు శ్రీనివాస్, అరవపల్లి శివప్రసాద్, కిలారు వెంకట సుబ్బారావు, గూడవల్లి పూర్ణచంద్రరావు, వెంకటస్వామి, మట్టపర్తి బుజ్జి, కిలారు ప్రసాద్, బాబు, షేక్ సైదులు, షేక్ శ్రీను, శీలం ఆదాం పాల్గొన్నారు. కానూరులో వెలగపూడి శంకరబాబు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. మహ్మద్ రఫీ, షేక్ ఇక్బాల్, ఇమాం, రమేష్, కాకి రమేష్, కోటేశ్వరరావు, సాదిక్, నాగలక్ష్మి, బాషా, అబిద్, పెద్ద రఫీ, కొండా వామేశ్వరరావు పాల్గొన్నారు. యనమలకుదురు ఎన్టీఆర్ గార్డెన్స్, ఎన్టీఆర్ సెంటరు వద్ద మొక్కపాటి శ్రీనివాస్, వల్లూరు అన్నపూర్ణ, అనంతనేని ఆజాద్, అశోక్‌ల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. బండి దుర్గారావు అనే నిరుపేదకు కూరగాయల బండిని వితరణగా అందజేశారు.


ముదునూరు, హనుమాన్‌జంక్షన్ సెంటర్‌లో

బాపులపాడు మండలంలో..

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలంలోని కానుమోలులో కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి గ్రామకమిటీ నేతలు చెడుగొండి శివశంకర్, చింతల వెంకటశివ అప్పారావు, దన్నే దుర్గారావు, తిప్పనగుంటతో తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు, సాయిల నాగేశ్వరరావు, కాకాని నాగేశ్వరరావు, మాదాల శ్రీనివాసరావు, మడిచర్లలోని భారీ ఎన్టీఆర్ విగ్రహానికి పుట్టా సురేష్, మోటూరి శ్రీనివాసరావు, భూక్యా రంగారావు, దేవినేని సత్యనారాయణ, వీరవల్లి కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి గుండపనేని ఉమావరప్రసాద్, మండాది రవీంద్ర, పిల్లా రామారావు, కలపాల రాజాబాబు నివాళులర్పించారు. కాకులపాడు టీడీపీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో చలసాని శ్రీనివాస్, జాస్తి భూపతిరావు, సత్యనారాయణ నివాళులర్పించారు. రంగన్నగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆళ్ల గోపాలకృష్ణ, కసుకుర్తి రంగామణి, పుసులూరి లక్ష్మీనారాయణ, మల్లవల్లిలో యనమదల వెంకయ్యారావు, అక్కినేని కృష్ణాజీ, ధర్మరాజు రేమల్లెలో యనమదల శ్రీనివాసరావు, గుడివాడ విజయానంద్, కలపాల రాధాకృష్ణ, యనమదల సుధాకర్, కలపాల సూర్యనారాయణ నివాళులర్పించారు.

హనుమాన్‌జంక్షన్: టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కాకాని కల్యాణ మండపం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. జంక్షన్ సెంటర్‌లో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నాయకులు నివాళులర్పించి, పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. టీడీపీ హనుమాన్‌జంక్షన్ పట్టణ కమిటీ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మూలకొట్టు సెంటర్, తారకరామ కాలనీల్లో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. పులిహోర పొట్లాలు పంపిణీ చేశారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికల్యాణి, నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేగిరెడ్డి పాపారావు, వడ్లిల్లి లక్ష్మి, గార్లపాటి రాజేశ్వరరావు, యలమంచిలి శ్రీరామచంద్రమూర్తి, నందిగం స్వామి, నితీష్‌కుమార్, వీరమాచినేని బుజ్జి, పర్వతనేని చిన్నా, వేగుంట సత్యం, హరికృష్ణ, అక్కినేని రాఘవేంద్రరావు, గుమ్మడిశేషగిరి,కంపసాటి కొండలరావు, గూడవల్లి రామారావు, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.


కంకిపాడులో అన్నదానం చేస్తున్న టీడీపీ నేతలు

500 మందికి అన్నదానం

కంకిపాడు: కంకిపాడులోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సామాజిక కార్యకర్త యలమంచిలి కిషోర్‌బాబు ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. మాజీ ఎంపీపీ దేవినేని రాజా, తుమ్మలపల్లి హరికృష్ణ, అన్నే ధన్నయ్య, సుదిమళ్ల రవీంద్ర, పులి శ్రీనివాసరావు, చలవాది రాజా, కొండా నాగేశ్వరరావు, ఏనుగ జయప్రకాష్, డీఎన్నార్ పాల్గొన్నారు. పార్టీ కంకిపాడు మండల కార్యాలయంలో కార్యాలయ బాధ్యుడు బొప్పూడి శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. కోలవెన్నులో స్థానిక టీడీపీ నాయకులు తుమ్మల జగదీష్, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈడుపుగల్లులో సర్పంచ్ పందిపాటి ఇందిర ఆధ్వర్యంలో దేవినేని రాజా, షేక్ షకార్ తదితరులు ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. పెనమలూరు మండలం గోసాలలో ఎండువ రాంబాబు, షేక్ సుబాని, కోనేరు సాంబయ్య పాల్గొన్నారు.

పొట్టిపాడులో..

ఉంగుటూరు: పొట్టిపాడులో ఎన్టీఆర్ స్మారకమందిరం వద్ద ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీడీపీ మండల అధ్యక్షుడు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. నాయకులు ఈసరి రవికుమార్, గూడపాటి సీతారామస్వామి, పామర్తి వెంకటేశ్వరరావు, గుడ్డేటి సుమతీ రాణి, సురేంద్ర, నాని, శ్రీను, సీతయ్య బాలాజీ, శ్రీను, రంగారావు, గవాస్కర్, మీరావలీ, రామ్మోహన్ పాల్గొన్నారు.

ఉయ్యూరులో..

ఉయ్యూరు: ఉయ్యూరు, మండల పరిధి గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు టీడీపీ నేతలు నివాళులర్పించారు. ముదునూరు సెంటర్‌లో పాలడుగు బాలాజీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. పెదఓగిరాలలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పోతిరెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గండిగుంటలో టీడీపీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, తెలుగు రైతు నాయకుడు కాకాని శ్రీనివాసరావు, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఎస్ఈఆర్ సెంటర్ వద్ద..

గుణదల: ప్రసాదంపాడులోని ఎస్‌ఈఆర్ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గుజ్జర్లపూడి బాబూరావు నివాళులర్పించారు. నేతలు గూడవల్లి నరసయ్య టీడీపీ లీగల్ సెల్ నాయకుడు గూడపాటి లక్ష్మీనారాయణ, వల్లభనేని శ్రీనివాసరావు, ఈలప్రోలు రాము, దాసరి శ్వేత, సుభాషిణి, గద్దే శివకుమారి, లింగమనేని రవికాంత్, వల్లూరిపల్లి శ్రీను పాల్గొన్నారు.


పొట్టిపాడులో..

నున్న, అంబాపురంలో..

విజయవాడ రూరల్: నున్న కోటగట్టు సెంటర్ వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ గ్రామ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. మాదు శివరాంప్రసాద్, బేతపూడి మురళి, గంపా శ్రీనివాస్‌యాదవ్, దండు సుబ్రహ్మణ్యంరాజు, పామర్తి శ్రీను, కేశవరెడ్డి, తిరుపతిరావు, శివారెడ్డి పాల్గొన్నారు. అంబాపురంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ మండల అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్న రామారావు నివాళులర్పించారు. గ్రామ టీడీపీ నేతలు పాల్గొన్నారు.


నున్నలో..

గుడివాడకు తరలిన టీడీపీ శ్రేణులు

గన్నవరం, జనవరి 18: గుడివాడలో టీడీపీ గురువారం నిర్వహించిన రా..కదలిరా సభకు గన్నవరం నుంచి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లాయి. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ టీడీపీ ఆరు పథకాలను ప్రకటించిందని యార్లగడ్డ పేర్కొన్నారు.

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం నుంచి వందలాది వాహనాల్లో తరలి వెళ్లారు. గన్నవరం ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో మండలం నుంచి భారీ సంఖ్యలో ప్రజానీకం కదలివెళ్లారు. మండలంలోని పలుగ్రామాల నుంచి హనుమాన్ జంక్షన్ మీదుగా తరలివెళ్లిన ఆటోలు, ద్విచక్రవాహనాలకు జంక్షన్ సెంటర్‌లో టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. 100 ఆటోలు, 250 ద్విచక్రవాహనాలపై కార్యకర్తలు తరలివెళ్లినట్లు రాజేశ్వరరావు తెలిపారు.

పెనమలూరు: గుడివాడలో రా..కదలిరా బహిరంగ సభకు పెనమలూరు నియోజకవర్గం నుంచి వేలాది టీడీపీ శ్రేణులు తరలివెళ్లాయి. పెనమలూరు మండలం నుంచి బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో పాతిక బస్సుల్లో కార్యకర్తలు తరలివెళ్లారు. ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లు, వ్యక్తిగత వాహనాల్లో భారీగా సంఖ్యలో వెళ్లారు. కార్యకర్తల బస్సులకు మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ జెండా ఊపి సాగనంపారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు ఆధ్వర్యంలో కానూరు నుంచి పది వాహనాల్లో గుడివాడ సభకు టీడీపీ కార్యకర్తలు తరలి వెళ్లారు.


ఉయ్యూరు: ఉయ్యూరు పట్టణం, మండల పరిధి గ్రామాల నుంచి గుడివాడలో రా..కదలిరా బహిరంగ సభకు పార్టీ నాయకులు, తెలుగు యువత నాయకులు గురువారం ఆటోలు, కార్లు, ద్విచక్రవాహనాలపై పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి గుడివాడ వెళుతున్న వాహనాలకు కాటూరు రోడ్డులో జెండా ఊపి ప్రారంభించారు.



రా..కదలిరా సభకు పెనమలూరు నుంచి బయలుదేరుతున్న బస్సుల వద్ద బోడె ప్రసాద్, నాయకులు, ఉయ్యూరు నుంచి బైక్‌లపై వెళుతున్న టీడీపీ కార్యకర్తలు, నాయకులు

చట్టప్రకారమే సమ్మె చేస్తున్నాం

గన్నవరం, జనవరి 18: చట్ట ప్రకారమే నోటీసులిచ్చి సమ్మె చేస్తున్నామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా నాయకురాలు రమాదేవి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవోకు గురువారం అంగన్వాడీలు అందజేశారు. అంగన్వాడీలపై ఎటువంటి చర్యలు తీసు కోవద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహజ న్యాయసూత్రాల ప్రకారం విచారణ జరపకుండా వాటిపై కఠిన చర్యలు తీసుకోవద్దని విన్నవించారు. ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులను ఉపసంహరించు కోవాలన్నారు. ప్రభుత్వం సమ్మెను అణిచివేయాలనే జీవో నెంబర్ 2 ద్వారా సమ్మెను నిషేధించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు బేతా శ్రీనివాసరావు, ఆంజనేయులు, సాంబ, లక్ష్మి పాల్గొన్నారు.


ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలు చూపుతున్న అంగన్వాడీలు

భరతమాతకు నివాళి

హనుమాన్‌జంక్షన్, జనవరి 18: గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించి, దేశం పట్ల గౌరవాన్ని పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సమరసత ఫౌండేషన్ బాపులపాడు మండల నాయకులు ఎదురువాడ శ్రీనివాసరావు, యడవల్లి పాండురంగారావు అన్నారు. సమరసత ఫౌండేషన్ బాపులపాడు మండల కమిటీ అధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యంపై ఈనెల 15 నుంచి 26 వరకు చేపట్టిన ప్రచారంలో భాగంగా గురువారం బాపులపాడు ఇందిరానగర్ కాలనీలో ప్రచారం చేశారు. గ్రామకూడలిలో భరతమాత చిత్రపటానికి నివాళులర్పించారు. అయోధ్య రామమందిరం ప్రతిష్ఠను పురస్కరించుకొని అక్షితలు పంపిణీ చేశారు. జనసేన నాయకుడు గరికపాటి శివశంకర్, సమరసత ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 18: మామిడితోటల్లో సరైన యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ చర్యలతో నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని రైతులకు జిల్లా ఉద్యానవనశాఖ అధికారి కె.జ్యోతి సూచించారు. మల్లవల్లిలోని మామిడి తోటలను మండల ఉద్యానవనశాఖ అధికారి హరిశ్చంద్‌తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. మామిడితోటల్లో ఆశించే తేనెమంచుపురుగు, తెగుళ్ల నివారణకు రసాయనాల పిచికారీపై అవగాహన కల్పించారు. మొగ్గలు, పిందెలు రాలిపోతున్నాయని రైతులు చెప్పడంతో పోషకాల లోపం, నీటి ఎద్దడి వల్ల పూత, పిందె రాలిపోతాయని వివరించారు. రేమల్లెలో ఏర్పాటు చేసిన రైపెనింగ్ చాంబర్‌ను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. మల్లవల్లి, రేమల్లె గ్రామాల మామిడి రైతులు పాల్గొన్నారు.

చెరకు, మినుము పంటల పరిశీలన

ఉయ్యూరు, జనవరి 18: గండిగుంటలో మినుము, చెరకు పంటలను జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారులు గురువారం పరిశీలించారు. మినుము పైరు పెరుగుతున్న తరుణంలో చీడపీడలు, తెగుళ్ల సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం చెరకు నరికి కర్మాగారానికి రవాణాచేస్తున్న తరుణంలో పాటించాల్సిన మెళకువలను చెరకు పరిశోధనా స్థానం ఉయ్యూరు సీనియర్ శాస్త్రవేత్త డి.సుధారాణి వివరించారు. కొత్తగా చెరకు సాగుచేసే వారికి విత్తనశుద్ధి, నాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఏడీఏ ఎఫ్‌టీసీ జ్యోతిరమణి, ఏవో పద్మజ, వీఏఏలు పి.హేమంత్, నాంచారయ్య, తిరుపతిరావు విజయకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ అక్షితలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 18: అయోధ్య శ్రీరామ జన్మభూమిలో ఈనెల 22న మందిర నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని, ప్రతి ఇంటికీ అయోధ్య రాముడి అక్షితలను అందజేస్తున్నామని గన్నవరం ఖండ కార్యవాహక్ ఎదురువాడ శ్రీనివాసరావు తెలిపారు. రేమల్లెలోని కోదండరామాలయంలో అక్షితలకు ప్రత్యేక పూజలు చేశాక సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరామక్షేత్ర ట్రస్ట్ అక్షితలను గురువారం ఇంటింటికీ పంపిణీ చేశారు. జింకా నలగామరాజు, యూత్ కన్వీనర్ బేతపూడి పవన్‌కుమార్, యనమదల వెంకటలక్ష్మి భక్తి బృంద సభ్యులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	110, 118, 129
చికెన్ విత్ స్కిన్	208
చికెన్ స్కిన్‌లెస్	218

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.30

రావులకొల్లు సోదరులకు కఠారి పరామర్శ



గుడివాడ : మాతృవియోగానికి గురైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావు, ప్రముఖ సిద్ధాంతి రావులకొల్లు సుబ్రహ్మణ్యేశ్వరరావులను మాజీ మంత్రి కఠారి ఈశ్వరకుమార్ గురువారం పరామర్శించారు. నాల్గో వార్డులోని రావులకొల్లు స్వగృహానికి కఠారి ఈశ్వర్‌కుమార్ వెళ్లి సోదరులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యుగపురుషుడు ఎన్టీఆర్ బాటలో చంద్రబాబు

● ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అభిమాన నేతకు ఘననివాళి



బందరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కొల్లు రవీంద్ర



పాపవినాశనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బుద్ధప్రసాద్



గుడివాడలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెనిగండ్ల రాము

మచిలీపట్నం టౌన్, జనవరి 18 : యుగపురుషుడు ఎన్టీఆర్ బాటలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే సత్తా చంద్రబాబుకే ఉందని మాజీ ఎంపీ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్సీ కెఎల్ నాయుడు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి గురువారం ఘన నివాళులర్పించారు. బండి రామకృష్ణ, గడ్డం రాజు, గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత, గోపీచంద్, బుల్లయ్య, కుంచే నాని, పల్లపాటి సుబ్రహ్మణ్యం, లంకిశెట్టి నీరజ, బాబా ప్రసాద్, పరబ్రహ్మం, నాగరాము, సమతా కీర్తి, ఆనంద్, సుధాకర్, దేవరపల్లి అనిత, హసీంబేగ్, లంకే హరికృష్ణ, అక్కుమహంతి రాజా, కొరెడ్ల సుశీల, ఫణికుమార్, ఇలియాస్ బాషా, పిప్పళ్ళ కాంతారావు, కొరెడ్ల సుశీల, బత్తిన దాసు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. **పెడన :** ఎన్టీఆర్ విగ్రహానికి వేణుగోపాలరావు, అబ్దుల్ ఖయూం, యక్కల శ్యామలయ్య, బూసం ఆనందరావు, రహమాన్ బేగ్, వహబ్‌ఖాన్, పడవల పైడేశ్వరరావు, పరసా సూర్యనారాయణ, చందన నారాయణరావు, కోరుమిల్లి వెంకటస్వామి, వాసా సాంబశివరావు, బెజవాడ నాగరాజు, బొడ్డు దీక్షానందుడు, వేములమడ జనార్ధన్, హమీదుల్లా, ప్రదీప్, కమ్మగంటి బాబు, జనసేన పార్టీ నాయకులు మట్టా శివపావని, నాని, కూనపరెడ్డి రంగయ్యనాయుడు తదితరులు నివాళులర్పించారు. **గుడివాడ :** ఎన్టీఆర్ 28వ వర్ధంతిని టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్టేడియం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంకు చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. కాకరాల సురేష్, దింట్యాల రాంబాబు, వాసే మురళీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** గుడ్లవల్లేరు, డోకిపర్రు, అంగలూరు, చంద్రాల, వడ్లమన్నాడు, కౌతవరం, పెంజంద్ర, ఉలవలపూడి,గాదేపూడి తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, పోలవరపు వెంకటరావు, జంగం మోహనరావు, సూరపనేని పరంధామయ్య, కోలా రాధాకృష్ణ, పొట్లూరి రవి కుమార్, చాపరాల బాలాజీ, ఎ.రామ్మోహనరావు, వి.బి.కె.బి.సుబ్బారావు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, వల్లభనేని వెంకటేశ్వ రరావు, తూము పద్మజ, నిమ్మగడ్డ శశికళ తదితరులు నివాళులర్పించారు. **పామర్రు :** నాలుగు రోడ్ల కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వర్ల కుమార్‌రాజా, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుదరవల్లి వెంకటచలపతిరావు, గొట్టిపాటి లక్ష్మీదాసు, వల్లూరిపల్లి గణేష్, దాలిపర్తి ప్రసాద్, మండపాక శంకర్‌బాబు, లాజరస్, దేవరపల్లి రామకోటేశ్వరావు, కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, అల్లంశెట్టి అంజిబాబు, ఈడే నాని, పరసా సుబ్రమణ్యం, మంతెన రామాంజనేయలు, గంటయ్య, కేదారాశిపల్లి శ్రీనివాసరావు, శీలం చింతయ్య, పానుగంటి సందీప్ పాల్గొన్నారు **కూచిపూడి :** కోసూరు, పెదముత్తేవి, మొవ్వ, కూచిపూడి తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించి ఆయన విగ్రహాలకు నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర, మాజీ ఎంపీపీ మంగమ్మ, తుమ్మల రాజా, వాసు, తాతినేని పూర్ణచంద్రరావు, మండవ కోటేశ్వరరావు, మండవ వెంకట్రావు, మండవ వెంకటేశ్వరరావు, వీరంకి తులసీదాస్, పేరుమోని గాంధీ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి :** ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని మోపిదేవి ప్రధాన కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రావివారిపాలెంలో పార్టీ సీనియర్ నాయకులు పరుచూరి అంజ య్య, కోనేరు సుందర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నడకుదుటి జనార్ధనరావు, కొల్లి మురళీకృష్ణ, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు. **కోడూరు :** కోడూరు ప్రధాన సెంటర్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి టీడీపీ, జనసేన నాయకులు నివాళులర్పించారు. పాలడుగు ఆనందరావు, బండే ఆదినారాయణ, బడే గాంధీ, పెద్ది భాస్కరరావు, మాచర్ల భీమయ్య, బడే వీరబాబు, మర్రే గంగయ్య, కనగాల వెంకటేశ్వరరావు, కొండవీటి సునీత, కాగిత రామారావు, పరిశె నాగమల్లేశ్వరరావు, నాగం బాపయ్య, ఒడుగు సత్యనారాయణ, గంటా గాంధీ, గోగినేని మల్లి, బడే సత్యనారాయణ, కోట సురేంద్ర, బడే వెంకట స్వామి, బడే రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. గొల్లపాలెం రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహానికి బండే శ్రీనివాసరావు, సుంకర లక్ష్మీ, బొడ్డు వెంకన్న, సోమశేఖరరావు, మాచవరంలో కూరాకుల ప్రసాద్, ఉల్లిపాలెంలో బొలిశెట్టి విఠల్‌రావు తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. **నాగాయలంక :** నాగాయలంక సెంటర్, నాల్గో వార్డు ఎన్టీఆర్ విగ్రహాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మెండు లక్ష్మణరావు, మండవ బాలవర్ధిరావు, ఉప్పల ప్రసాద్, మేడికొండ విజయ్, లకనం నాగాంజనేయులు, తలశిల బుల్లియ్య చౌదరి, తిరుమలశెట్టి మస్తానరావు, బండ్రెడ్డి మల్లిఖార్జునరావున, రేమాల మురళీ, లంకే శ్రీనివాస ప్రసాద్, విశ్వనాథపల్లి భిక్షం, నాగిడి తాతారావు, షేక్ జాని, చిట్టా వీర అన్నపూర్ణయ్య, సైకం విజయభాస్కరరావు, తోట శ్రీనివాసరావు, రేమాల బాబురావు, సబ్బినేని శ్రీనివాసరావు, బోనం పాపారావు, చిట్టా శ్రీనివాసరావు, మాదివాడ అర్జునరావు, మండవ బాబురావు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ రూరల్ :** పులిగడ్డలో టీడీపీ సీనియర్ నాయకులు మండలి రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. **పెదపారుపూడి :** యలమర్రు లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరపనేని వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ చౌదరి, కార్యదర్శి మసిముక్కు రాంబాబు, వెంకట నారాయణ, చప్పిడి కిషోర్, గోగం రామారావు, మాజీ టీడీపీ అధ్యక్షులు సూరపనేని రమణబాబు, గొరిపర్తి రవికుమార్, కూచిపూడి సుబ్బయ్య, నత్తవాణి పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** గరికపర్రులో మండల టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. గూడపాటి గిరిబాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు, కళ్ళం వంశీకృష్ణారెడ్డి, వీరంకి వరహాలరావు, పాముల శ్రీనివాసరావు, పిట్టు వెంకటేశ్వరరావు, ఈడే వాసు పాల్గొన్నారు. తోట్లవల్లూరులో ఎన్టీఆర్ విగ్రహానికి వీరంకి వెంకట గురుమూర్తి, వ నెక్కలపూడి మురళీ, గొరిపర్తి గోపయ్య, ఎంఎం దౌలా, వల్లూరు రమేష్ తదితరులు నివాళులర్పించారు. అనంతరం పులిహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. **నందివాడ :** తమిరిశ, తుమ్మలపల్లి, రామాపురం, కుదరవల్లి, లక్ష్మీనరసింహాపురం, పోలుకొండ, గొంగళ్లమూడి, జనార్ధనపురం, పెదలింగాల గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు ఘననివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. పోలుకొండలో ఉప్పల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **చల్లపల్లి :** ఎన్టీఆర్ పార్కులో వర్ధంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ చిత్రపటానికి మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎంపీటీసీ సభ్యుడు మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, టీడీపీ నేతలు నిడమానూరి దిలీప్‌కుమార్, జల్లూరి ప్రసాద్, రావి చిట్టి, తాతా ప్రదీప్, రావి రాజేశ్వరరావు, కోట సత్యనారాయణ, బావిశెట్టి కనకదుర్గ, వాసిరెడ్డి రాకేష్, మోర్ల శివ, వార్డుసభ్యులు అంబటి భువనేశ్వరరావు, షేక్ సిలార్ తదితరులు నివాళులర్పించారు. వక్కలగడ్డలో ఎన్టీఆర్ చిత్రపటానికి తాతినేని సాయి, మల్లుపెద్ది దుర్గామహేష్ తదితరులు నివాళులర్పించారు. పాగోలులో మేకా వెంకటేశ్వరరావు, మేకా పెద్దబ్బాయ్, వేమూరి రమేష్, వక్కలగడ్డ శివరామకృష్ణ, మల్లంపల్లి శివరామకృష్ణ, కొక్కిలిగడ్డ ఆదాం నివాళులర్పించారు. **బంటుమిల్లి :** ఎన్టీఆర్ వీరాభిమాని మోతుకూరి సీతారామయ్య ఆధ్వర్యంలో పెడన ఇన్‌చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. బొర్రా కాశీ, యిల్లూరి లీలాకృష్ణ, అంగర రంగనాథ్ యార్లగడ్డ శ్రీనివాసరావు, వాసు, బాలాజీ, కేదార్, భూపతి రమేష్, రాంబాబు పాల్గొన్నారు.

పాపవినాశనంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

ఘంటసాల : పాపవినాశనంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని గురువారం మాజీ ఉపసభాపతి బుద్ధప్రసాద్ ఆవిష్కరించారు. శ్రీకాకుళంలోని ఎన్టీఆర్ విగ్రహానికి, బీసీ కాలనీలోని ఎన్టీఆర్ స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షుడుతుమ్మల చౌదరిబాబు, టీడీపీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, కుంపటి అనిత, ముప్పనేని రవిప్రసాద్, గాజుల నాగ శ్రీనివాసరావు, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), అత్తలూరి గోపిచంద్, భాను ప్రకాష్, మణి, ప్రభాకర్, సుంకర ప్రవీణ్, సుంకర వెంకటేశ్వరరావు, సుంకర వినయ్, పరిశె చలపతి, దిరిశం వెంకట్రావు, రాజగోపాలరావు, చిట్టిబాబు, మేకా శ్రీనివాసరావు, దాసం రామకృష్ణ, కుంపటి సుబ్బారావు, అంబటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కోడూరులో ఎన్టీఆర్ చిత్రపటానికి నేతల నివాళి



చల్లపల్లిలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు



బంటుమిల్లిలో కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో..



పామర్రులో వర్ల కుమార్‌రాజా ఆధ్వర్యంలో...



మొవ్వలో..



గుడ్లవల్లేరు నుంచి ట్రాక్టర్లతో ర్యాలీగా...



పెడన నుంచి బొడ్డు వేణుగోపాలరావు నేతృత్వంలో..



మోపిదేవి నుంచి కార్లలో ర్యాలీగా...

రా...కదలిరా..సభకు భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

మచిలీపట్నం టౌన్ , జనవరి 18 : గుడివాడలో చంద్రబాబు పాల్గొన్న రా కదలిరా బహిరంగ సభకు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో మచిలీపట్నం నగరం, బందరు రూరల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. టీడీపీ నాయకులు, గోపు సత్యనారాయణ, కుంచే నాని, లంకే శేషగిరి , కాగిత వెంకటేశ్వరరావు, ఎండీ ఇలియాస్ బాషా, కార్యదర్శి పిప్పళ్ళ కాంతారావు, కాగిత గోపాలరావు, పివిఫణికుమార్, లంకే హరికృష్ణ, బత్తిన దాసు, గుమ్మడి విద్యాసాగర్ , గంజాల రవికుమార్ . తదితరులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. **పెడన :** రా కదలిరా సభకు పెడన పట్టణం నుంచి పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఎన్టీఆర్‌కు నివాళులర్పి ంచిన అనంతరం ర్యాలీగా బయలుదేరి మల్లాయపాలెం వెళ్లారు. ర్యాలీని బస్టాండ్ సెంటర్‌లో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొడ్డు వేణుగోపాలరావు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. **గుడ్లవల్లేరు :** గుడివాడలో రా...కదలి రా బహిరంగ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి 10 వేల మంది తరలి వెళ్లారు. 522 పైగా ఆటోలు, 50కి పైగా ట్రాక్టరుల్లు, 1000కి పైగా బైక్‌లపై కార్యకర్తలు తరలివెళ్లారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. **బంటుమిల్లి :** రా.. కదలిరా బహిరంగ సభకు పెడన ఇన్‌చార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్యకర్తలు తరలివెళ్లారు. **చల్లపల్లి :** చంద్రబాబు పాల్గొన్న రా కదలిరా సభకు చల్లపల్లి నుంచీ టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణకుమారి, మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, నేతలు మోర్ల ప్రసాద్, షేక్ నబీఘోరి, మాలెంపాటి శ్రీనివాసరావు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు పెద్దఎత్తున తరలివెళ్లారు. **మోపిదేవి :** గుడివాడలో ఏర్పాటు చేసిన రా...కదలిరా బహిరంగ సభకు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. వ ఆయా గ్రామాల నుంచి వచ్చిన 45 కార్ల ర్యాలీని మండల టీడీపీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ నాయకులు రావి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కొమ్ము పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **నాగాయలంక :** టీడీపీ ఆధ్వర్యంలో గుడివాడలో జరిగిన రా...కదలిరా బహిరంగసభకు నాగాయలంక నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వివిధ వాహనాల్లో తరలివెళ్లారు. **పెదపారుపూడి :** గుడివాడలో చంద్రబాబు పాల్గొన్న రా కదలిరా సభకు మండల పార్టీ అధ్యక్షుడుచలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో 200 ఆటోలు, 500 బైక్‌లతో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరపనేని వెంకట సత్యనారాయణ, కార్యదర్శి మసిముక్కు రాంబాబు, కూచిపూడి సుబ్బయ్య, గొరిపర్తి రవికుమార్, కలపాల కిషోర్, లెనిన్, చప్పిడి కిషోర్, దూళ్ల జమ్మిబాబు, నత్తవాణి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీపై ఉమ్మడి పోరాటం

● టీడీపీ, జనసేన కార్యకర్తలకు కొల్లు రవీంద్ర, బండి రామకృష్ణ పిలుపు



మచిలీపట్నం టౌన్, జనవరి 18 : అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వైసీపీపై ఉమ్మడి పోరాటం చేద్దామని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర, జనసేన నియోజక వర్గం ఇన్‌చార్జి బండి రామకృష్ణ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బస్‌స్టాండ్ సెంటర్‌లో హోటల్ అరుగులపై కూర్చుని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. గ్రామాల్లో, డివిజన్ల ఇరు పార్టీల నాయకులు కలసి పర్యటించాలన్నారు. ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తూ విశ్వాసం కల్పించాలన్నారు. గొర్రెపాటి గోపీచంద్, రూరల్ పార్టీ నాయకులు కుంచే నాని, తలారి సోమశేఖర్, లంకే శేషగిరి,మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గోపు సత్యనారాయణ, అక్కుమహంతి రాజా, పివిఫణికుమార్, కార్పొరేటర్‌లు చిత్తజల్లు నాగరాము, మరకాని సమతాకీర్తి, అన్నం ఆనంద్ , సుధాకర్ నాయకులు ఎండి ఇలియాస్ బాషా, పిప్పళ్ళ కాంతారావు, బత్తిన దాసు, కొరెడ్ల సుశీల పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు కాంతయ్యకు వెంకట్రామ్ తదితరుల నివాళి


కోడూరు : కోడూరుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు యార్లగడ్డ కాంతయ్య గురువారం మరణించారు. జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు, దావు చిన్నబాబు, బెల్లంకొండ కురుమ కోటేశ్వరరావు, మద్దూరి కాంతారావు, పిల్లి మల్లిఖార్జునరావు, దావు మల్లి, రమణ తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామ ర్శించారు.



తాళ్లపాలెం జడ్పీ పాఠశాల 1997-98 బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మచిలీపట్నం టౌన్, జనవరి 18 : తాళ్ళపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీ య సమ్మేళనం గురువారం సందడిగా జరిగింది. 1997-98 సంవత్సరంలో పదో తరగతి చదివిని పూర్వ విద్యార్థులు మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. తమకు విద్యనేర్పిన గురువులను ఘనం గా సత్కరించారు. అప్పటి ఉపాధ్యాయులు కె. రామ్మోహనరావు, కె.వి. నరసింహారావు, సిహెచ్. శ్రీరామమూర్తి, ప్రస్తుత హెచ్ఎం జ్యోత్స్నదేవిలను సత్కరించారు.



బ్రహ్మపురం పాఠశాల..

పెడన : బ్రహ్మపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరం ఏడో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం జరిగింది. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన విద్యార్థులు తరలివచ్చి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను సన్మానించారు.